క్లుప్తంగా

ఘనంగా మదర్స్ డే వేడుకలు



హసన్‌పర్తి: మదర్స్ డే వేడుకలను పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చల్లా పూలమ్మ జ్ఞాపకార్థ వారి కుటుంబ సభ్యులు ఒకటవ డివిజన్ ముచ్చర్లల్లో ఆశ వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానికులు పులెంట్ల శ్రీధర్, చిర్ర రాజేష్, మట్టెడ పాల్, కర్ర సాంబశివారెడ్డి, సంగంరెడ్డి రాణి, సతీష్‌చారి, కర్ణాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



హన్మకొండ చౌరస్తా: ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్మిక చైతన్య మాసోత్సవాల్లో భాగంగా హనుమకొండ 4వ డివిజన్‌లోని పెద్దమ్మగడ్డలోని ప్రభుత్వ పాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్మికశాఖ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు 23రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొని వైద్య పరీక్షలు చేసి సలహాలు, సూచనలు ఇచ్చి మందులు అందజేశారు. బీఆర్‌ఎస్ 4వ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మిక మాసోత్సవ కోఆర్డినేటర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, కృష్ణ, జాహిద్, అజయ్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితురాలికి బియ్యం అందజేత



వరంగల్: నగరంలోని 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లోని దామెర మహబూబికి వాక్ సమాఖ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బీజేపీ కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకటరమణ 50కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సమక్షంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ బాధితురాలి ఇంటి స్థలంలో బీఆర్‌ఎస్ జెండా గద్దెను నిర్మించి బీఆర్‌ఎస్ నాయకులు కబ్జాకు యత్నించగా, బాధితురాలి పక్షాన మూడు రోజులుగా బీజేపీ నాయకులు చేసిన పోరాటం ఫలించి ఆ స్థలం ఆమెకు తిరిగి దక్కిందన్నారు. వాక్ సమాఖ్య ఫౌండేషన్ ద్వారా వర్ధన్నపేట మండలంలోని 650పైగా కుటుంబాలకు గత 15ఏళ్లుగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, మార్టిన్ లూథర్, వెంకటేష్, సతీష్, సుబ్రహ్మణ్యం, సముద్రాల పరమేశ్వర్, జగదీశ్వర్, కొత్తకొండ రాజు, ప్రవీణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖిలా వరంగల్: వరంగల్ మధ్యకోట దారిలోని శరణ్య కన్వెన్షన్ హాల్‌లో విశ్వభారతి హైస్కూల్ 1995 -96వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు ఒకచోటుకు చేరి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఆడెపు చంద్రమోహన్, బొల్ల పూర్ణానంద, చొప్పరి లత, బొల్లు భూపత్ర పాల్గొన్నారు.

క్రాంతికుమార్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ మైక్రో బయాలజీ విభాగం పరిశోధకుడు గందె క్రాంతికుమార్‌కు డాక్టరేట్ ప్రకటించారు. జెనిటిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ బ్రింజాల్ (సోలానమ్ మెలాంజిన్ (విత్ బింజప్రి జీన్ ఫర్ ఫంగల్ డిసీజ్ రెసిస్టెన్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గందె క్రాంతికుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటయ్య పర్యవేక్షణలో క్రాంతికుమార్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

కవితకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ విభాగం పరిశోధకురాలు మునిగడప కవితకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎడ్యుకేషనల్ ప్రోగ్రాం ఆఫ్ ది తెలంగాణ గవర్నమెంట్ ఫర్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్ – ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కవితకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. సోషియాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పర్యవేక్షణలో కవిత తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

చిన్నకోవెల వద్ద హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు



ఖిలా వరంగల్: సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తుల పూజలు



కాశిబుగ్గ: వివేకానంద కాలనీలోని కోతి విగ్రహం వద్ద..



నగరంలో వైభవంగా హనుమాన్ జయంతి

హన్మకొండ కల్చరల్: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాల్లో ఆంజనేయస్వామికి ఆదివారం ఆకుపూజలు, వడమాల శోడషోపచార ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రేశ్వరాలయంలో ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతపూజ, మహాగణపతిపూజ, రుద్రేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకాలు, మహాలింగార్చన నిర్వహించారు. ములుగురోడ్డులోని గణపతి సచ్చిదానంద వరద క్షేత్రంలో కార్యసిద్ధి ఆంజనేయుడిని తమలపాకులు, పండ్లు, లడ్డులు, వడమాలలతో అలంకరించి విశేష పూజలు పూజలు నిర్వహించారు. హనుమకొండ స్నేహనగర్‌లోని గోదామాధవ ఆధ్యాత్మిక ప్రచార కేంద్రంలో నిర్వాహకుడు ఆరుట్ల శ్రీనివాసాచార్య స్వామి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకం చేశారు. పరశురాందళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు.

కాజీపేటలో..

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్‌లోని అభయాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను అర్చకుడు జాగర్లపూడి శ్రీనివాసశర్మ ప్రారంభించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి – సుజాత దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, కాంగ్రెస్ నాయకులు గుర్రం కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, తొట్ల రాజుయాదవ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో..

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే దేవాలయ సముదాయంలో వీరాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. 41వ రోజులపాటు దీక్షలో ఉన్న 60మంది హనుమాన్ మాలధారులు మాల విరమణ చేసి, పూర్ణాహుతి హోమం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, బీజేపీ మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, ఆలయ కమిటీ సెక్రటరీ పి.భాస్కర్‌రావు, శివరామకృష్ణ, పరశురాములు, ఏఎస్‌ఆర్.ప్రసాదరావు, ఎన్.భాస్కర్, జి.భాస్కర్, సూర్యనారాయణ, ఆలయ పూజారులు వ్యాకరణం వెంకట కోటేశ్వర్‌రావు, కార్తికేయశర్మ, అర్వపల్లి సత్యనారాయణ, ఆంజనేయశాస్త్రి పాల్గొన్నారు.



కరీమాబాద్: గణేష్‌నగర్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న హనుమాన్ భక్తులు

గణేష్‌నగర్‌లో..

కరీమాబాద్: హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ రంగశాయిపేట గణేష్‌నగర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకుడు జలాభిషేకం, చందనాభిషేకం, అర్చనలు చేశారు. అనంతరం గణేష్‌నగర్, రహమత్‌నగర్, రంగశాయిపేట జంక్షన్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లూరి శ్రీనివాస్, సుతారి రాజు, చిన్నాల రాధాకిషన్, అలువాల సారంగం, జి. సదానందం, బండారి రవిబాబు, బండి అశోక్, అలువాల రంజిత్, కందగట్ల రాకేష్, గై కిరణ్, శ్రీనివాస్, చిరంజీవి, కోటి, రవి, సాంబయ్య, ప్రవీణ్, ఉదయ్, రాజేశ్వర్‌రావు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: కాశిబుగ్గలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. కాశిబుగ్గలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం, శ్రీరంగనాథస్వామి దేవాలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అలాగే, వివేకానందకాలనీ రోడ్డు నంబర్ -2లో కోతి విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వంగరి రవి, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ఓని భాస్కర్, వేముల నాగరాజు, గోరంటల మనోహర్, క్యాతం రంజిత్, ఆరుట్ల కృష్ణమాచార్యులు, శ్రీకాంతాచారి పాల్గొన్నారు.

త్రికోటలో..

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్ త్రికోటలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. వరంగల్ శివనగర్ సీతారామచంద్రస్వామి ఆలయంలో, విశ్వనాథకాలనీలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో, శివనగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రత్యేక రథంపై హనుమాన్ విగ్రహ శోభాయాత్రను నిర్వహించారు.



కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఆలయంలో హోమం



కాజీపేట అభయాంజనేయుడి ఆలయంలో..



కాశిబుగ్గ రంగనాథస్వామి ఆలయంలో..

ఈద్గా అధ్యక్షుడిగా జబ్బార్



ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఖిలా వరంగల్ ఈద్గా, జానుల్లా షహీద్ కబరస్థాన్ అధ్యక్షుడిగా వరంగల్ ఎస్‌ఆర్‌ఆర్‌తోటకు చెందిన మహమ్మద్ అబ్దుల్ జబ్బార్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సంస్థ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

పబ్లిక్ గార్డెన్ వాకర్స్ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 5వ డివిజన్ కొత్తూరుకు చెందిన తక్కళ్లపెల్లి శ్రీనివాస్ గెలుపొందారు. ప్రత్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డిపై 12 ఓట్ల మెజారిటీతో శ్రీనివాస్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు సర్దార్ ఓంకార్‌సింగ్ వెల్లడించారు. ప్రధాన కార్యదర్శిగా నిమిషకవి విజయ్‌కుమార్, కోశాధికారిగా బూర గాంధీ, ఉపాధ్యక్షుడిగా పరకాల కుమారస్వామి, జాయింట్ సెక్రటరీగా చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా జ్యోతిరెడ్డి, సుంకర రవికుమార్ ఎన్నికైనట్లు వివరించారు.

బీజేపీ విశ్వకర్మ సెల్ కన్వీనర్‌గా రామోజు మోహనచారి



వరంగల్ చౌరస్తా: బీజేపీ వరంగల్ జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్‌గా రామోజు మోహనచారిని నియమించినట్లు పార్టీ రాష్ట్ర విశ్వకర్మ సెల్ కన్వీనర్ బ్రహ్మశ్రీ పూసాల బ్రహ్మచారి ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు మోహనచారి కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



కరీమాబాద్: మదర్స్ డేను పురస్కరించుకుని కామాక్షి మహిళా మండలి ఆధ్వర్యంలో నక్కలపల్లి రోడ్డులోని ఎలగందుల వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, బ్రెడ్లు, పండ్లను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం పలు కాలనీల్లో తడి, పొడి చెత్తపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు బండారి శ్రీకళ, ఉపాధ్యక్షురాలు కె.సంధ్య, కార్యదర్శి నాగమణి, సహాయ కార్యదర్శి వసుంధర, కోశాధికారి మహేశ్వరి, సలహాదారు సూర్యకళ, కార్యవర్గ సభ్యులు అఫ్రోజ్, అనిత, అన్నపూర్ణ, సుమలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంపై కుటుంబ పెత్తనం సరికాదు



మాట్లాడుతున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్

కాశిబుగ్గ: వరంగల్ దయానందకాలనీలోని కనకదుర్గామాత దేవాలయం అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ నాయకుడు మీసాల ప్రకాశ్ చేస్తున్న కుటుంబ పెత్తనం సరికాదని 27వ డివిజన్ బీఆర్‌ఎస్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ అన్నారు. కనకదుర్గామాత దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్‌కుమార్ మాట్లాడుతూ తన కుటుంబ సభ్యులను ట్రస్టీలుగా నియమించుకొని ఆలయంపై మీసాల ప్రకాశ్ కుటుంబ పెత్తనం సాగిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు కూరతోట సదానందం, చింతాకుల సునీల్‌కుమార్, సింగిరెడ్డి సాంబ, వెంకన్న, కొమ్ము రాజ్‌కుమార్, శ్రీధర్, యాకుబ్, కమిటీ సభ్యులు గడ్డల యాలాద్రి, సవారియా సురేష్, శివశంకర్, మొగిళి, పూజారి శరత్, పరమేశ్వర్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

హసన్‌పర్తి: 56 డివిజన్ టీఎన్జీవోస్‌కాలనీ -2లో పోచమ్మతల్లి బోనాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమాన్ని పురస్కరించుకుని బోనాల ప్రదర్శన ఆకట్టుకుంది. మహిళలు బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించి పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఐదురోజుల పాటు పోచమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠాపన విజయవంతానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎలుగాటి మురళీధర్ రెడ్డి, రమేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, రాచర్ల కిరణ్, గుత్తికొండ నారాయణ, రమేష్, శ్రీధర్, మంజుల, రాణిరెడ్డి, మల్లారెడ్డి, దేవ్‌సింగ్, మహేందర్, అజయ్, లక్కిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్, రాఘవులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెరకవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌ను ఖిలా వరంగల్ ఈద్గా, కబరస్థాన్ నూతన కమిటీ అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో రూ.1.5కోట్ల అంచనా వ్యయంతో ఈద్గాను సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఖిలా వరంగల్ ఈద్గా, హజ్రత్ సయ్యద్ జానుల్లాహ షహీద్ గ్రేవియార్డ్‌కు వక్ఫ్‌బోర్డ్ నూతన కమిటీ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది

వరంగల్ చౌరస్తా: రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. వరంగల్ హంటర్‌రోడ్డులో రైతు సేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి, పత్తి, వరి మొదలగు పంటలకు కావాల్సిన సేంద్రియ పురుగు మందులు రైతు సేవ కేంద్రంలో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు పొన్న స్వామి కార్పొరేటర్ గందె కల్పన, బీఆర్‌ఎస్ నాయకులు గందె నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, సునీల్ కుమార్, సుధాకర్, గోపాలకృష్ణ, చిన్నారావు పటేల్, సంజీవులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

ఎమ్మెల్యే పరామర్శ

కాశిబుగ్గ: 19వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన చింత చరణ్ (సన్నీ) అనే యువకుడు ఇటీవల వరంగల్ బస్టాండ్ వద్ద బస్సు ప్రమాదంలో మృతి చెందాడు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నరేందర్ పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, గోరంటల మనోహర్, వేముల నాగరాజు, బొంబుల కుమార్, క్యాతం రంజిత్ తదితరులు ఉన్నారు.

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ నాయుడు

ఖిలా వరంగల్: ఇసుక లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని న్యూ కాకతీయ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుంచు రాజు, ప్రధాన కార్యదర్శి సీహెచ్.శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఈమేరకు వరంగల్ ఎనుమాముల సమీపంలోని వరంగల్ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో కోశాధికారి ఎస్.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన నూతన కార్యవర్గ ప్రతినిధులు సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చీఫ్ అడ్వైజర్‌గా లారీ ఓనర్స్ రాష్ట్ర కోశాధికారి వేముల భూపాల్, లీగల్ అడ్వైజర్‌గా ఎం.కిషన్‌కుమార్ గౌడ్‌ను నియమించినట్లు వివరించారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోతురాజు, నర్సింహరెడ్డి, గౌస్, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, శ్రీధర్, రవికిషోర్, విక్రమ్‌గౌడ్, రమేష్, మధుసూదన్, వీరస్వామి, రవీందర్, కుమారస్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.

టీడీపీ మినీ మహానాడును విజయవంతం చేయాలి

వరంగల్/రామన్నపేట: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీన వరంగల్ ములుగురోడ్డు సమీపంలోని సునీల్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి తెలుగు వారి ఆత్మగౌరవ సభ (మినీ మహానాడు)ను విజయవంతం చేయాలని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్రస్థాయి వరంగల్ పార్లమెంటరీ పరిశీలకులు బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. నగరంలో ఓ ప్రైవేటు హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ వెండితెర ఇలవేల్పు ఎన్టీఆర్.. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశానికి చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. వరంగల్‌లో జరుగనున్న మినీ మహానాడును విజయవంతం చేయాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి బాబా ఖాదర్‌అలీ కోరారు. సమావేశంలో నాయకులు ఎండీ.రహీమ్, చాడా మరియ, రాష్ట్ర నాయకులు గట్టు ప్రసాద్‌బాబు, విద్యాసాగర్‌రావు, నాగవెల్లి సురేష్, జీఎల్.శ్రీధర్, చిలువేరు రవీందర్, చెన్నోజు రఘుబాబు, సురేష్, కొంగర ప్రభాకర్, బత్తిని ఎల్లయ్యగౌడ్, పిట్టల శ్రీనివాస్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బండి పుల్లయ్య